కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 31 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 117, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## విద్యుత్ విచారణ... కమిషన్‌కు కొత్త చైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం



**హైదరాబాద్ జూలై30(నిఘా న్యూస్):** తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితుల య్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం *మిగతా2లో..*

## నేడు జిష్ణుదేవ్ వర్మ... గవర్నర్‌గా ప్రమాణం



**హైదరాబాద్ జూలై 30(నిఘా న్యూస్):** తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పద వీ ప్రమాణస్వీకారం చేయను న్నారు. రాజ్‌భవన్‌లో బుధ వారం సాయంత్రం 5.03 గంటలకు *మిగతా2లో..*



# లక్షన్నర రుణమాఫీ... నిధుల విడుదల

**గత పదేళ్లలో 14 లక్షల కోట్లు ఎగవేసిన కార్పొరేట్ కంపెనీలు**

### 6,40,223 మందికి రైతులకు రూ.6190.01 కోట్లు నిధులు విడుదల

- మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.9 కోట్లు
- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- 25 వేల కోట్లు రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్
- ఆరునెలల్లో 43 వేల కోట్లు వడ్డీ చెల్లించాము
- 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి
- రాజకీయ ప్రయోజనం కాదు, రైతు ప్రయోజనం ముఖ్యమన్న సీఎం
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్ జూలై30(నిఘా న్యూస్):** తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రె స్ ప్రభుత్వానికి ముఖ్యమని అందుకనే రుణ మాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నా రన్న ఆయన గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశా యని చెప్పారు. కానీ *మిగతా2లో..*






## దయనీయంగా వయనాడ్

- ఆర్మీ హెలికాప్టర్లతో సాయం
- కొనసాగుతున్న వరదతో సహాయక చర్యలకు ఆటంకం
- విరిగి పడుతున్న కొండ చరియలు, ఇళ్లల్లోకి వరద నీరు
- 107కు పెరిగిన మృతుల సంఖ్య
- నేటినుంచి రెండు రోజులు సంతాప దినాలు



*తిరువనంతపురం,జూలై30(నిఘా న్యూస్):* కేరళలోని వయనాడ్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. వయనాడ్ జిల్లాలో పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా *మిగతా2లో..*

## గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

- గర్భిణిలకు వసతి గృహాలు అందుబాటులోకి రావాలి
- ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలు చురుకుగా పనిచేయాలి
- గిరిజన సంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష




*అమరావతి జూలై30(నిఘా న్యూస్):* గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డా రు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమశాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. 2014 *మిగతా2లో..*

## కదులుతున్న బస్సులో... యువతిపై అత్యాచారం

- నోట్లో గుడ్డలుగుక్కి అత్యాచారం చేశారన్న బాధితురాలు
- ఒకరి అరెస్ట్, మరొకరి కోసం గాలింపు

*హైదరాబాద్ జూలై30(నిఘా న్యూస్):* కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం ఘటన సంచలనం రేపింది. తెలంగాణలోని నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ స్లీపర్ బస్సులో మహిళపై అఘాయిత్యం జరిగింది. నోట్లో గుడ్డలు కుక్కి డ్రైవర్ తనపై అత్యాచారం చేశాడని అర్ధరాత్రి ఒంటి గంటకు డయల్ 100 ద్వారా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో *మిగతా2లో..*




## స్కిల్ యూనివర్సిటీ బిల్లు ఆమోదం

- అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టిన శ్రీధర్ బాబు
- కొత్తవారు చర్చలో పాల్గొనేలా చూడాలన్న కెటిఆర్

*హైదరాబాద్ జూలై30(నిఘా న్యూస్):* స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు అధు నాతన పరిజ్ఞానం అందించడంతో పాటు నైపుణ్యా లను పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంగళవారం ఆయన శాసనసభలో ప్రవేశపె ట్టారు. ఇది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు కానుంది. ఈ యూనివర్సిటీ ద్వారా రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన దిశగా సర్కారు ముందడుగు *మిగతా2లో..*



## తన కులం తెలియనోళ్లు... కుల గణన గూర్చి అడుగుతున్నారు

- ఇదే సభలో కులగణన బిల్లు ఆమోదిస్తాం
- తనను ఎంత అవమానించినా క్షమాపణలు కోరను
- అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలపై రాహుల్ సవాల్



**న్యూఢిల్లీ జూలై30(నిఘా న్యూస్):** ఇదే సభలో కులగణన బిల్లును ఆమోదించి చూపుతామని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రకటించారు. లోక్ సభలో బిజెపి ఎంపీ అనురాగ్ ఠాకుర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ తీవ్రంగా విరుచు కుపడ్డారు. తనను అవమానించారని మండిపడ్డారు. అనురాగ్ ఠాకుర్ 'ఎవరికైతే తమ కులం కూడా తెలియదో వారు కుల గణన గురించి మాట్లాడుతున్నారని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ ఎవరైతే ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వారికి సంబంధించిన సమస్యలు లేవనెత్తుతారో వారిని కించపరుస్తున్నారని అన్నారు. కులం తెలియని వారు కూడా కుల గణన గురించి మాట్లాడుతున్నారు. ఈ సభలోనే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రిజర్వేషన్‌ను వ్యతిరేకించారని నేను స్పీకర్‌కు *మిగతా2లో..*

## కేంద్రానికి రెండు లక్షల జరిమానా

- వన్ ర్యాంక్ వన్ పెన్షన్ జాప్యంపై సుప్రీం ఆగ్రహం
- నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలి
- లేదంటే మేమే రంగంలోకి దిగుతాం



**న్యూఢిల్లీ జూలై30(నిఘా న్యూస్):** పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రీటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ పక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని *మిగతా2లో..*

## బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తే... నిధులు ఇచ్చినట్లేనా..!

- నిలకడైన వృద్ధిరేటే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- పేర్లు లేనంత మాత్రాన విస్మరించినట్లు కాదు
- బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి నిర్మల సమాధానం



**న్యూఢిల్లీ జూలై30(నిఘా న్యూస్):** బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్ పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ *మిగతా2లో..*

## అసెంబ్లీకి కేసిఆర్ దుమ్మాతో... ఆశలు వదులుకున్న నేతలు

- ఎమ్మెల్యేల యూటర్న్ ప్రచారం ఒట్టిదే
- బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర
- మరికొందరు చేరుతారన్న మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి



**హైదరాబాద్ జూలై30(నిఘా న్యూస్):** ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంటకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఇదంతా బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలని అన్నారు. తమ ఎమ్మెల్యేలు జారి పోవడంతో కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి తేల్చిచెప్పారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నా రు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉ ంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ *మిగతా2లో..*

## గంజాయి పంటపై... సీసీ కెమెరాలతో నిఘా



- గంజాయి నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- గత ప్రబుత్వ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం
- హెూంమంత్రి వంగలపూడి అనిత

*విశాఖపట్నం జూలై30(నిఘా న్యూస్):* వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. గంజాయి నివారణ, పోలీస్ సంక్షేమం విరీద సవిరీక్ష నిర్వహించామని తెలిపారు. పోలీసు విభాగం *మిగతా2లో..*

## పవన్ కళ్యాణ్ కేసులపై విచారణ నిలిపివేత

### గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయ స్థానం కీలక ఆదేశాలు

**అమరావతి జూలై 30(నిఘా న్యూస్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో గ్రామ వార్డు సచివాలయ వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ కేసు పెట్టింది అయితే ఈ కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ తరఫు న్యాయ వాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రభుత్వ న్యాయ వాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. దీంతో విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోద్కెన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.

## రిటర్న్స్ దాఖలు చేయకుంటే అంతే సంగతులు

### నేటితో ముగియనున్న గడువు

**న్యూఢిల్లీ జూలై 30(నిఘా న్యూస్):** ఆదాయపు పన్ను చెల్లింపుదారులు రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు జులై 31 బుధవారంతో ముగియ నుంది. ఇప్పటికైతే పొడిగించే సూచనలేవీ కనిపించడం లేదు. గతేడాది కూడా ఇలాగే పొడిగించలేదు. గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో చెల్లించే వీలున్నప్పటికీ పాత విధానం ఎంచుకునే వారు మాత్రం ప్రయోజ నాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఎవరైతే పాత పన్ను విధానంలో ఐటీఆర్ ఫైల్ చేయాలనుకుంటున్నారో పెనాల్టీ చెల్లించడంతో పాటు అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అవసరం లేని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జుల్కె 31లోపు ఐటీఆర్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. అందులో కొత్త పన్ను విధానమే డిఫాల్ట్‌గా ఉంటుంది. గడువులోపు ఐటీఆర్ దాఖలు చేస్తే ఏది ప్రయోజనకరమైతే ఆ విధానానికి మారే అవకాశం ఉంటుంది. నిర్దేశిత గడువు దాటిన తర్వాత కొత్త పన్ను విధానం మాత్రమే అమల్లో ఉంటుందని ఐటీఆర్ వెబ్‌సైట్ పేర్కొంటోంది. అంటే పాత పన్ను విధానం ఎంచుకునే ఆప్షన్ ఉండబోదు. డెడ్‌ల్కెన్ ముగిశాక బిలేటెడ్ ఐటీఆర్‌ను కేవలం కొత్త పన్ను విధానంలో మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పాత పన్ను విధానంలో మినహా యింపులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ట్యాక్స్‌పేయర్లు కోల్పోతారు. దానివల్ల కొత్త పన్ను విధానం కింద అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. మరోవైపు ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇప్పటికీ చిన్న చిన్న సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు పెంచే ఉద్దేశమేదీ లేదని ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. జుల్కె 30వ తేదీ వరకు 6 కోట్ల మందికి పైగా రిటర్నులు దాఖలు చేయగా.. అందులో 70 శాతం మంది కొత్త పన్ను విధానాన్నే ఎంచుకున్నారని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడిరచారు.

## తన కులం తెలియనోళ్లు... కుల గణన గూర్చి అడుగుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేయాలనుకుంటున్నాను అని బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ సభలో అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని దేశానికి హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ తన వాగ్దానాన్ని పునరుద్ఘాటించారు. మీరు ఎంత కావాలనుకుంటే అంతగా నన్ను అవమానించవచ్చు, కానీ మేము పార్లమెంటులో కుల గణనను పాస్ చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. తర్వాత ఠాకూర్ తన వ్యాఖ్యల్లో ఎవరి పేరును ప్రస్తావించలేదని చెప్పారు. కులం గురించి తెలియని వ్యక్తి కుల గణన గురించి మాట్లాడుతున్నారని నేను అన్నాను, కానీ నేను ఎవరి పేరు ప్రస్తావించలేదని అనురాగ్ ఠాకుర్ తెలిపారు. కానీ తర్వాత రాహుల్ గాంధీ , ఠాకూర్ తనను దుర్భాషలాడారని, అవమానించారని

ఆరోపించారు. అయితే ఆయన నుంచి తాను క్షమాపణలు కోరుకోవడం లేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన హామీల్లో కుల గణన ఒకటి. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ దీనిని భారతదేశం యొక్క ఎక్స్-రే అని పిలిచారు. దేశంలో ఎంత మంది వెనుకబడిన వారు, దళితులు, గిరిజనులు ఉన్నారో ఎవరికీ తెలియదా జనాభాలో అత్యధికంగా ఉన్న వారికి వారి సంఖ్య తెలియదు. బిజెపి ప్రభుత్వానికి కులాల డేటా అక్కర్లేదు. కానీ వివిధ కుల సమూహాల జనాభాను నిర్ధారించడానికి మేము భారతదేశం యొక్క ఎక్స్-రేను పొందుతాము. కుల గణన పూర్తయితే దేశం మారిపోతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. కాగా కుల ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని బిజెపి ఆరోపించింది.

## బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తే... నిధులు ఇచ్చినట్లేనా..!


(మొదటిపేజీ తరువాయి)

వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు. గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడిరచారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడ్కెన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025%-%26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు.

# లక్షన్నర రుణమాఫీ... నిధుల విడుదల

(మొదటిపేజీ తరువాయి)

సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు, రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6 మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని, గత ప్రభుత్వం 60 నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తి చేయలేక పోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25 వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు.అప్పుల్లో కూరుకు పోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారనిఎట్టి పరిస్థితుల్లో




రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం. నిధులు సేకరించామని తెలిపారు. నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని, ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని, జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని, సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు, ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూల్కె, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం. అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.

# దయనీయంగా వయనాడ్

(మొదటిపేజీ తరువాయి)



కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిథిలాల కింద ఛిద్రమయ్యాయి. వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివర కు 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూ కార్యాలయం వెల్లడిరచింది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహా యక శిబిరానికి పంపించారు. అయితే ప్రమాద వశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కొట్టుకుపోయాయి. కొండచరియల పడటంతో వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండక్కైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు.

వయనాడులో కొండచరియలు విరిగిపడటంతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందజేస్తామని ప్రకటించారు. వయనాడు అంశంపై కేంద్ర మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారు. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని తెలుసుకున్నారు. బీజేపీ కార్యకర్తలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ప్రధాని మోదీ సూచించారు. కొండచరియలు విరిగిపడి చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతులకు రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50 వేల పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు.

# గంజాయి పంటపై... సీసీ కెమెరాలతో నిఘా

(మొదటిపేజీ తరువాయి)




ఇన్వెస్టిగేషన్ టూల్ లేవని చెప్పారు. ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉందని తెలిపా రు. ఈ ఐదు జిల్లాల్లో గంజాయి నియంత్రణకు కృషి చేస్తున్నామని వివరించారు. ఏజెన్సీలో గంజాయి పంట మీరీద సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని అన్నారు. గంజాయి నివారణపై మంత్రివర్గ ఉప సంఘం నియమించినట్లు గుర్తుచేశారు. హోం మంత్రి, విద్యా శాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రితో కలిసి ఈ ఉపసంఘం పనిచేస్తోందని వివరించారు. గంజాయి వివరాలు ఇస్తే వారికి బహుమతి ఇస్తామని ప్రకటించారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామ ని మంత్రి అనిత వెల్లడిరచారు. విశాఖపట్నం నుంచి అన్ని జిల్లా ఎస్పీలతో సమీక్ష సమా వేశం నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో మహీంద్రా వాహన తయారీ సంస్థ పోలీసులను బ్లాక్‌లో పెట్టిందని గుర్తుచేశారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీరీద పరిశీలిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో సరెండర్ సెలవులు ఇవ్వకుండా చేశారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో సరెండర్ లివులు నిధులిస్తామని స్పష్టం చేశారు. మంగళ వారం నాడు విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మంత్రి అనిత మీరీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో చివరికి పోలీసుల భద్రత కోసం పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం ఏపీనే అని చెప్పారు. వైసీపీ హయాంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టం లేక, కట్టడం మానేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో సోషల్ మీరీడియా మీరీద దృష్టి పెడతామని మంత్రి అనిత పేర్కొన్నారు. మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం అమలు అవు తోందని స్పష్టం చేశారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలను గుర్తిం చి వాటి మీరీద పోలీసు దృష్టి పెట్టామని చెప్పా రు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు పోలీసు శాఖ వద్ద లేవని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో అధునాతన పరికరాలు, వాహనాల నిర్వహణ సరిగా లేదని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థ మళ్లీ పటిష్టంగా పని చేయాలని మంత్రి అనిత సూచించారు. సోషల్ మీరీడియాలో కొంతమంది హోంశాఖపై, వ్యక్తిగతంగా తనపై బురద జలుతున్నారని విమర్శించారు. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తమ ప్రభుత్వం వచ్చాక పోలీసు శాఖ పని తీరు మీరీద, వైసీపీ ప్రభుత్వ విఫల విధానాలపై త్వరలోనే పూర్తి సమాచారంతో మీరీడియా సమావేశం నిర్వహిస్తానని స్పష్టం చేశారు. పోలీసుల సంక్షేమంపై దృష్టి పెట్టామని అన్నారు. పోలీస్ అంటే భయం కాదు, భద్రత అని భరోసా రావాలన్నారు. తమ ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని తెలిపారు. మహిళా భద్రత మీరీద మరింత పటిష్టంగా పని చేయాలని సూచించారు. తిరిగి మళ్లీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.

# స్కిల్ యూనివర్సిటీ బిల్లు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

వేసిందని మంత్రి అన్నారు. న్కెపుణ్య విశ్వ విద్యాలయాన్ని ఆర్థిక ప్రణాళికల వ్యూహాత్మక పెట్టుబడిగా శ్రీధర్‌బాబు అభివర్ణించారు. సోమవారం ఉదయం 10 గంటలకు శాసన సభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారు జామున 3 గంటల వరకు సభ కొనసాగిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కీలక సూచన చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో కేటీఆర్ ఈ సూచన చేశారు. ఒకే రోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభను నడిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నాము. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు. వారందరూ మాట్లాడాలని అనుకుంటున్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా.. రోజుకు 2 లేదా 3 పద్దులపైన చర్చ పెట్టాలని కోరుతున్నాం. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నారు. ఈ సమావేశాలు అయిపోయాయి. కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలి. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉ ంటుంది. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలి. మా వైపు నుంచి తప్పకుండా కో ఆపరేషన్ చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## విద్యుత్ విచారణ... కమిషన్‌కు కొత్త చైర్మన్

(మొదటిపేజీ తరువాయి)

నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చ్కెర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. చ్కెర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో కమిషన్ ఏర్పాటు, దాని చ్కెర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కమిషన్ చ్కెర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ చ్కెర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చ్కెర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన చ్కెర్మన్‌ను నియమించింది.

## గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో ఉన్న పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రధాన్యత శాఖగా చూసిందని అధికారులు వెల్లడిరచారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చెప్పారు. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై సీఎం సమీక్ష జరిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

## కదులుతున్న బస్సులో... యువతిపై అత్యాచారం

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తమైన పోలీసులు ఓయూ పీఎస్ సమీపంలో బస్సును ఆపి సీజ్ చేశారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు ఉండగా ఒకరిని అదుపులోకి తీసుకున్నా రు. పరారీలో ఉన్న మరో డ్రైవర్ కృష్ణ (ప్రధాన నిందితుడి) కోసం గాలిస్తున్నట్లు సీఐ రాజేందర్ వెల్లడిరచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ ఎన్.రాజేందర్ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర షాక్‌కు గురైన బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించి నట్టు చెప్పారు.

## కేంద్రానికి రెండు లక్షల జరిమానా

(మొదటిపేజీ తరువాయి)



మండిపడిరది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖల్కెన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడిరది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

## నేడు జిష్ణుదేవ్ శర్మ... గవర్నర్‌గా ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

# అసెంబ్లీకి కేసీఆర్ డుమ్మాతో... ఆశలు వదులుకున్న నేతలు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు,తిరిగి సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. ఛాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చ్కెర్ దగ్గర కు వచ్చి మాట్లాడారా, ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగా చెప్పారు. జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామ న్నారు. ఉప్పల్- నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలం లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత చాలా కీలకమైనది. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులు కున్నారు. కేసీఆర్ కు ప్రజలమీరీద ప్రేమ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడిరచలేకపోయారు అని అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీరీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉ ంటారని బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యే లు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాఖకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుం డా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం మీరీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వ కపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ పార్టీలో బి తొలగించి తిరిగి టి పెట్టే దమ్ముందా అని మాజీ మంత్రి కేటీఆర్‌కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్ రెడ్డి సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలని అడిగారని, దానికీ కుడా సరే అన్నామని చెప్పారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్యాలు పదిలం

### పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం



**పీర్జాదిగూడ, జూలై 30 (నిఘా న్యూస్):** స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు, బీ.పి,మధుమేహం, మూత్ర, థైరాయిడ్ మొదలైన అన్ని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణి చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిళేశ్వర్ రావు, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళ డాక్టర్ ప్రతిభ, కుమార్ అనురాధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట, జూలై 30 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం పగిడి మారి శివారులో గల నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన డంపింగ్ యార్డును మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న తడి చెత్త, పొడి చెత్త నిర్వహణను పర్యవేక్షించారు. నారాయణపేట మున్సిపాలిటీలోని 24 వార్డుల నుంచి రోజుకు ఎంత చెత్త సేకరణ జరుగుతుందని, ఎన్ని ట్రాక్టర్లు ఎన్ని ఆటోలు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ సునీతను కలెక్టర్ ప్రశ్నించారు. రోజుకు 18 మెట్రిక్ టన్నుల చెత్తను 4 ట్రాక్టర్లు, 10 ఆటోల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని కమిషనర్ సునీత కలెక్టర్ కు తెలిపారు.

## నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

### నారాయణపేట నాయి బ్రాహ్మణ జిల్లా కమిటీ



**నారాయణపేట, జూలై 30 (నిఘా న్యూస్):** నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో నాయి బ్రాహ్మణ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చినటువంటి ఉచిత విద్యుత్ లో ఈ ప్రభుత్వం కొనసాగించాలని 58 ఏళ్ళు నిండిన నాయి బ్రాహ్మణులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రతి మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. అలాగే నాయి బ్రాహ్మణులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సంక్షేమనికి కేటాయించిన 250 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500 కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే నాయి ఫెడరేషన్ ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులకు చైర్మన్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

### ఉత్సవ కమిటీ ప్రతినిధి బిక్కుమళ్ల అంజయ్య గుప్తా



**ఉప్పల్, జూలై 30 (నిఘా న్యూస్):** ఆగస్టు 4వ తేదీ ఆదివారం ఉప్పల్లో అంగరంగ వైభవంగా జరిగే నల్ల పోచమ్మ బోనాల జాతరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి కి మంగళవారం పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధి బిక్కు మల్ల అంజయ్య గుప్తా ఆహ్వాన పత్రాన్ని అందజేసి జాతరకు రావాలనిఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య గుప్తా మాట్లాడుతూ నల్ల పోచమ్మ బోనాలను ప్రతి ఏడు లాగే ఈసారి కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బజారు జగన్నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

# బిజెపి బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ బడ్జెట్

- **కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి దళిత గిరిజనులకు న్యాయం చేయాలి**
- **డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**వరంగల్, జూలై 30 (నిఘా న్యూస్):** కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ,ఎస్టీ ల జనాభా దామాషా ప్రకారం దళిత,గిరిజనులకు బడ్జెట్ ల పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సామాజిక అన్యాయానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులే నిదర్శనమని శంకర్ అరోపించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ ఎస్టీ ల జనాభా దామషా ప్రకారం బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హన్మకొండలోని సుందరయ్య భవన్ లో డిబిఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డిహెచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ ల అధ్యక్ష వర్గంగా సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దేశంలో 20 శాతం వున్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదు. కోతల నిధులతో సంపూర్ణ సామాజిక న్యాయం సాధిస్తామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో సెలవిచ్చారన్నారు. రాష్ట్రంలో సైతం 18 శాతం ఎస్సీ జనాభా వుందని ఎన్నికల మ్యానిపెస్టో లో పొందుపరిచి బడ్జెట్ కేటాయింపులు మాత్రం 15 శాతం జనాభా ప్రతిపాదికనే కెటాయించి బిజెపి కేంద్ర ప్రభుత్వం బాటలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిచిందని అరొపించారు. కేంద్ర బడ్జెట్ లో గిరిజనుల బడ్జెట్ అంకెల గారడిగి మారిందన్నారు.గత సంవత్సరం సవరించిన బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించి ఈ ఆర్థిక సంవత్సరం



కేవలం 539కోట్లు స్వల్పంగా పెంచి 13000 కోట్లు కేటాయించారన్నారు. కేంద్రం లో మొత్తం బడ్జెట్ 48.20లక్షల బడ్జెట్ లో ఎస్సీ సబ్ ప్లాన్ కు ఎస్సీల జనాభా 20 శాతం దామాషా ప్రకారం కేటాయించకుండా కేవలం 16శాతం ప165492.72 లక్షల కోట్లు కేటాయించి కేంద్ర ప్రభుత్వం దళితులకు అన్యాయం చెసిందన్నారు. ఇక రాష్ట్రంలో ఇక రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి 1803 కోట్ల నిధులకు కోత కొసి కేవలం 50,180,13 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి కి గత ప్రభుత్వం 36750 కోట్లు కేటాయించి కేవలం 14649 కోట్ల నిధులను మాత్రమే ఖర్చు చెసిందన్నారు. 2024-25 బడ్జెట్ లో ఎస్సీ అభివృద్ధి నిధికి 33,124.04 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2,91,159 కోట్లు కాగా పెరిగిన దళితుల జనాభా 18 శాతం దామాషా ప్రకారం 52,409కోట్లను కేటాయించకుండా కేవలం33,124 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టాన్ని ఉల్లంఘించిందన్నారు. గత ప్రభుత్వం అమలు చెసిన దళిత కుటుంబానికి దళిత బంధు పథకం స్థానంలో 12 లక్షలకు పెంచి అంబేద్కర్ ఆభయ హస్తం పథకం అమలు చేస్తామని చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ప్రకటించింది. కాని బడ్జెట్ పత్రంలో మాత్రం తెలంగాణ దళిత బంధు పథకానికి రేండు వేల కోట్లు కేటాయించడం చూస్తే గత బడ్జెట్ ను కాపి పెస్ట్ చెసిందనడానకి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 18 లక్షల కుటుంబాలకు కేవలం రెండు వేల కోట్లు కేటాయించినది. అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 1666 కుటుంబాలకు మాత్రమే దళిత బంధు కాదు అంబేద్కర్ ఆభయ హస్తం పథకం అందనుందన్నారు. కాని ఇప్పటి వరకు పథకం అమలుకు మార్గదర్శకాలు విడుదలలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇక పథకం అమలు ప్రారంభానికి ఇంక ఎన్ని నెలలు ఎదురు చూడాలనొని అవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విద్యానిధి కి గిరిజనులకు38 కోట్లు ,దళితులకు కేటాయించిన 500ల కోట్లు విద్యార్థుల బకాయిలకే సరిపొవన్నారు. విద్యకు 15 శాతం నిధులు పెంచుతామని ఎన్నికల హామీని తుంగలో తోక్కి కేవలం 7.3 శాతమే నిధులను మాత్రమే కేటాయించిందన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూళ్ళ ఏర్పాటు చెస్తామనె హామీని పక్కన పెట్టి సంక్షేమ హాస్టళ్ళ సమీకృత హాస్టల్ గా మారస్తామని రెండువేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో వికెసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలకర శ్రీనివాస్, పిఎంసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సంపత్, డిఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహార్,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి మేకల అనిత, డిహెచ్ పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలేందర్ కార్యదర్శి రొంటాల దేవా, కెవిపిఎస్ జిల్లా ఉపాద్యాక్షులు దూడపాక రాజేందర్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఆశోక్,జిల్లా నాయకులు చందర్, సిరిమల్ల సుభద్ర కనకం కావ్య,రత్నం, స్వామి,కమాలకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు ఒకటవ తేదీన..

## హరిహర కళాభవన్ లో ఇంపాక్ట్ శిక్షణా తరగతులు



### శిక్షణ పొందిన పలువురికి సర్టిఫికెట్లు అందజేత

**ఉప్పల్, జూలై 30 (నిఘా న్యూస్):** వ్యక్తి వికాస శిక్షణలో భాగంగా ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్‌గా శిక్షణ పొందిన పలువురు సర్టిఫికెట్ లను అందుకున్నారు. వ్యక్తిత్వ వికాస తరగతులకు సంబంధించిన పర్సనాలిటీ డెవలప్మెంట్, వర్క్ లైఫ్ బ్యాలెన్స్, బ్యూటిఫుల్ లైఫ్, టెక్ నాలెడ్జ్, కంటెంట్ క్రియేషన్, అబ్జర్వేషన్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, గోల్ అచీవ్మెంట్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఇలా పలు రకాలైన అంశాల మీద నెల రోజుల పాటు సాగిన ఆన్లైన్ లో శిక్షణ తీసుకొని, రెండు రోజులు పాటు సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హోటల్ లో ఆఫ్ లైన్ శిక్షణ తరగతులను కూడా పూర్తి చేసుకొని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు, ప్రముఖ ట్రైనర్ ,సినీ యాక్టర్ ప్రదీప్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమెంటో అందుకోవడం జరిగింది. ఫౌండేషన్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విధంగా ఏవైనా ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి ఉచితంగా అవసరమైన అంశాల మీద క్లాసెస్ తీసుకుంటామని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్ గా సర్టిఫికెట్స్ అందుకున్న రవి మానె పల్లె బ్రదర్స్ తెలియజేశారు. పూర్తి ఉచితంగా ఎంతో మంది ట్రైనర్స్, మోటివేషన్ స్పీకర్స్ చేత ఆగస్టు 1,2, 3 వ తారీఖులలో సికింద్రాబాద్ హరి హర కళాభవన్ లో జరిగే మేఘ ఇంపాక్ట్ ప్రోగ్రాంకు హాజరై జ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశాన్ని వీలైనవారు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# బీసీల హక్కులను కాలరాస్తున్న సర్కార్

### బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఆవేదన



**కోరుట్ల, జులై 30 (నిఘా న్యూస్):** బీసీల హక్కులను కాలరాస్తున్న సర్కార్ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికయ్యాక మరో మాట బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటారా ఇది ముమ్మాటికి చాలా అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల లోపు ఓబిసి డిక్లరేషన్ చేసి,బీసీ కుల గణన చేసి బీసీలకు అదనంగా కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామన్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాలలో బీసీ డిక్లరేషన్ పై ఊసే ఎత్తలేదని బీసీలకు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉన్నందున ఎవరు ప్రశ్నించలేరని ఇప్పుడు ప్రభుత్వం మనసులో ఉన్న దురుద్దేశం బయటపడిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మొండి చేయి చూపించడం ఇది బీసీలపై తీవ్ర వివక్ష చూపించడమేనని ఇది తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవాన్ని నయవంచన చేయడమేనని బీసీల నోటికాడి ముద్ద లాగి ఇతరులకు లబ్ధి చేకూర్చడమే అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ఓబీసీ కుల గణన నిర్వహించిన తర్వాతే ఎలక్షన్లకు వెళ్లాలని బీసీల హక్కుల సాధన కోసం బీసీలందరూ ఏకమై 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

### వనపర్తి జిల్లాలో...

# 16527 రైతులకు 154.58 కోట్ల రుణమాఫీ





### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి, జులై 30 (నిఘా న్యూస్):** రెండవ విడత పంట రుణ మాఫీ సందర్భంగా వనపర్తి జిల్లాలో 16527 రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి హైదారాబాద్ లో రెండవ విడతగా 6.30 లక్షల రైతు కుటుంబాలకు రూ. 6198 కోట్లు రుణమాఫీ ప్రకటించగా వనపర్తి జిల్లా రైతులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీ నిధులు విడుదల చేశారు. వనపర్తిలోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, బ్యాంకర్లు హాజరయ్యారు. హైదారాబాద్ లో ముఖ్యమంత్రి రెండవ విడత రుణమాఫి కార్యక్రమాన్ని ఐడిఓసి లో ఏర్పాటు చేసిన పెద్ద టివి తెరలపై వీక్షించారు. ముఖ్యమంత్రి ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లాలోని 16527 మంది రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు రుణ మాఫీ చేస్తూ నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత రుణమాఫీలో లక్ష రూపాయల వరకు జరిగిన రుణమాఫీ జిల్లాలోని 27,066 మంది రైతు కుటుంబాలకు రూ.145.55 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో వివిధ కారణాల వల్ల 1140 మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరించుకొని వారి ఖాతాల్లో సైతం రుణమాఫీ జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ప్యాక్స్ చైర్మన్లు, బ్యాంకర్లు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తిర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారిని ఉత్సవ విగ్రహాలను స్వర్ణాభరణాలతో,పలు రకాల పూలతో ఉభయదేవేరుల సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారిని శోభామయంగా అలంకరించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి ఇంద్ర విమాన రథోత్సవం కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం ఏ.ఈఓ లోకేష్ రెడ్డి,టెంపుల్ సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


*-శ్రీకాళహస్తి, జూలై 30 (నిఘా న్యూస్):*

## జిల్లెలగూడలో ఫలహారపు బండి ఊరేగింపు



**బాలాపూర్, జూలై 30 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ 39 డివిజన్లో గల నవభారత్ యూత్ అసోసియేషన్ బోనాల ఉత్సవాలలో భాగంగా ఫలహారం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతిలో భాగమని, అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని అన్నారు. బోనాల ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో 39 డివిజన్ కార్పొరేటర్ మాధురి సురేఖ, కార్పొరేటర్ జిల్లా సౌందర్య విజయ్, 40వ డివిజన్ కార్పొరేటర్ రేఖ లక్ష్మణ్, దయానంద్, ఎం ప్రశాంత్, పాల్గొన్నారు. అతిథిలను ఉన్న కమిటీ సభ్యులు ఏ రమేష్, వీరస్వామి, పి బాలకృష్ణ, ఎన్ శ్రీనివాస్, జే అశోక్, జి సాయి, ఈ శ్రీనివాస్, నర్సింహా సత్కరించారు.

## మైసమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు



**గోల్నాక, జూలై 30 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండగ ప్రతికనీ అంబర్ పేట నియోజకవర్గం బిజెపి మాజీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఆషాడ మాస చివరి మంగళవారం గోల్నాక డివిజన్ లోని గోవింద్ నగర్ శ్రీ మైసమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని, అష్టైశ్వర్యాలను ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలేరు రామచందర్, కాలేరు శివ, కాలేరు రాఘువేందర్, గోవింద్ వేణుగోపాల్, గోవింద్ వినయ్, రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రతిపాదనలు యధావిధిగా చేపట్టాలి

## కలెక్టర్ కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి



**వనపర్తి, జులై 30 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలో గతంలో మంజూరు అయిన పెండింగ్, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి విజ్ఞప్తి చేశారు. సాగునీటి కోసం చేసిన ప్రతిపాదనలు యధావిధిగా చేపట్టాలని కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులతో జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో, జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, నిధులు మంజూరి ఉండి ఆగిపోయాయని,ఈ పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతుల విస్తృత ప్రయోజనాల కోసం చేపట్టిన సాగునీటికి సంబంధించిన పెండింగ్ పనులు ఎటువంటి మార్పులు లేకుండా యధావిధిగా చేపట్టాలని కోరారు. ఘణపూర్, బుద్దారం చెరువులను ప్రత్యేక జి.ఓ ద్వారా 3500నుండి 5వేల ఆయకట్టుకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టడం జరిగిందని, నేటి ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారని, దాన్ని వల్ల వేలాది రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని, కాబట్టి గత ప్రతిపాదనల ప్రకారమే నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడిమాడ రిజర్వాయర్ పూర్తి చేయాలని,కర్నే తాండా కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతిపాదించిన విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రూ.50 కోట్లతో చేపట్టే రామన్నగుట్ట రిజర్వాయర్ డీ8 ఎంజె, కాశీమ్ నగర్, రేమద్దుల,అంజనగిరి పరిధిలో పనులకు టెండర్ పిలవాలని విజ్ఞప్తి చేశారు. బుర్రవాగు చెక్ డ్యాంలో భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలని, నాగవరం,రాజానగరం పరిధిలో ఉన్న భూములపై దేవాదాయ శాఖ నిషేధిత జి.ఓ ఎత్తివేయాలని కోరారు. సవాయిగుడెం,నాచనహల్లి మధ్యలో ఉన్న జమ్ముల తాండకు అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలని, కె.ఎల్.ఐ.కెనాల్స్ ద్వారా నీళ్ళు వెంటనే విడుదల చేయించేవిధంగా కృషి చేయాలని చెప్పారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం రూ.5 కోట్లు మొదటివిడత, రెండో విడత రూ.32కోట్లు మంజూరై వున్నాయని వెంటనే ప్రారంభించాలని, జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలని, అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయని వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ రోడ్డు పనులు ప్రారంభించాలని, పాలిటెక్నిక్,నూతన హాస్టల్స్, ప్యాలెస్ ఆధునీకరణ చేపట్టాలని కోరారు. చిట్యాల, పీర్లగుట్ట డబుల్ బెడ్రూం దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని,అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలని అన్నారు. ఎస్ డి ఎఫ్ నిధులలో రూ.5కోట్లు మాత్రమే ఖర్చు జరిగిందని, మిగతా రూ.15కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించాలని, పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలని సూచించారు. టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వెసైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, 33/11 కేవీ, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని,డ్రైనేజీలు,పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలని, రోడ్ల విస్తరణలో ఇళు ్ళ కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలని కోరారు. పెబ్బేరులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలని కలెక్టర్ కు వివరించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సావధానంగా విన్న కలెక్టర్ గతంలో ప్రారంభమైన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య, మాజీ జెడ్ పిటిసి లు సామ్యానాయక్, రఘుపత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కృష్ణస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ ఎంపిపి సేనాపతి, తిరుపతయ్య, పృథ్వి రాజ్,రైతు సమితి నాయకులు గౌడ నాయక్, దేవర్ల నరసింహ, చంద్రశేఖర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, రాళ్ళ కృష్ణయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సయ్యద్ జమీల్, సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము పాల్గొన్నారు.



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రాజమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేసిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్.

*–గోల్నాక, జూలై 30 (నిఘా న్యూస్):*

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న జర్నలిస్టులు.

### శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**శేరిలింగంపల్లి, జూలై 30 (నిఘా న్యూస్):** టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నూతన ప్రెస్ క్లబ్ కమిటీ శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల తిరుపతిరెడ్డి,ఉపాధ్యక్షులుగా డి.శ్రీనివాస్, ప్రణయ్, అశోక్ యాదవ్,కోశాధికారి వరుణ్, జాయింట్ సెక్రటరీలుగా సాద నరేష్,గోవర్ధన్ రెడ్డి,ప్రవీణ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మల్లేష్, శంకర్,నాగరత్నం, ఎండి యాసిన్,రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### జడ్పిహెచ్ఎస్ బడంగ్పేట్ ప్రధానోపాధ్యాయుడు కోరని అర్జున్



**బాలాపూర్, జులై 30 (నిఘా న్యూస్):** క్రమశిక్షణ, అంకితభావంతో కఠోర సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులు రాణించాలని జడ్పిహెచ్ఎస్ బడంగ్పేట్ ప్రధానోపాధ్యాయుడు కోరని అర్జున్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సరూర్నగర్ ప్రధాన అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి రంగారెడ్డి జిల్లా మూడవ జావలిండే సెలబ్రేషన్, 100, 400 మీటర్ల జిల్లా ఎంపికలో జెడ్పిహెచ్ఎస్ బడంగ్ పేటకు చెందిన విద్యార్థిని కె భాగ్యశ్రీ మంచి ప్రతిభ కనబరిచారని తెలిపారు. జావలిన్ త్రో లో 16 సంవత్సరాల బాలికల విభాగం తృతీయ స్థానం సాధించారని తెలిపారు. వచ్చేనెల 7వ తేదీ జరిగే మూడవ రాష్ట్రస్థాయి జావలిన్ డే సెలబ్రేషన్ ఎంపిక చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ విద్యార్థిని ప్రతిభ పట్ల టీచర్స్, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు క్రీడా శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## గంజాయి నిర్మూలన పై స్పెషల్ డ్రైవ్

### రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత




**విశాఖపట్నం, జూలై 30 (నిఘా న్యూస్):** విశాఖ పోలీస్ కమిషనరేట్ లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్ని జిల్లాల ఎస్పీలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు నేరనియంత్రణ ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి అనిత పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్రస్థాయిలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. గంజాయి వివరాలు ఎవరైనా చెబితే వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.

### ఆగస్టు 25న..

## కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ




### పోస్టరును ఆవిష్కరించిన సంఘం ప్రతినిధులు

**సిద్దిపేట, జూలై 30 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆగష్టు 25న శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కొరివి కృష్ణ స్వామి సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నగేష్ ముదిరాజ్ తెలిపారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇస్లామీయ కాలేజ్ చౌరస్తా ముస్తాబాద్ ఎక్స్ రోడ్డు సమీపంలో వచ్చేనెల ఆగష్టు 25న చేపట్టే కొరివి కృష్ణ స్వామి విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను మంగళవారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట్ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నాగేష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోడేటి సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ కొరివి కృష్ణ స్వామి స్వాతంత్రం కోసం పోరాడారని ఆయన 1922 వ సంవత్సరంలో ముదిరాజ్ మహాసభ పేరుతో నిజాం నవాబ్ హయాంలో ముదిరాజలందరిని ఏకం చేసినటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆగస్టు 25 న పెద్ద సంఖ్యలో ముదిరాజులు, బహుజనులు ఏకమై ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంతం శ్రావణ్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పడిగే ప్రశాంత్, ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు యమధర్మ ముదిరాజ్, జంగిటి శ్రీనివాస్, సుతారి రాజా, దివిటి రాయుని సత్తయ్య, చింతమడక రాజన్న,తోట్ల పరశురాములు, బైరి యాదగిరి, చెంది శ్రీనివాస్, బోనాల శ్రీనివాస్, తొడ నవీన్, రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టం అమలు చేయాలి

### రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్, జూలై 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ కూలీలకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం కృషిచేయాలని, అందులో భాగంగానే వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల భృతి చెల్లించాలని, ఆసరా పెన్షన్ మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు ఆరు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లుల తో పాటు సమ్మర్ అలవెన్స్ వెంటనే విడుదల మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అన్నారు. గ్రామాల్లో చాలా సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఇండ్లు మంజూరి చేయకపోవడం వల్ల ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మించి ఉన్న ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని అన్నారు. ప్రస్తుత పాలకులు వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూలీ బందు పథకం అమలు చేయాలని,ఎన్నికల గ్యారంటి లలో భాగంగా ఇండ్లు లేని పేదలకు గృహ జ్యోతి పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వడమే కాకుండా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సాగు భూమి లేని వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ భూములను పంపిణి చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పోరాటలు చేస్తామని సృజన్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా నాయకులు ఎగుర్ల మల్లేశం, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే మహిళల అభ్యున్నతి రక్షణ సాధ్యం

- జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీత
- మహిళా సమాఖ్య వనపర్తి కన్వీనర్ గా ఇరగోటి జయమ్మ




**వనపర్తి, జులై 30 (నిఘా న్యూస్):** మహిళల రక్షణ, అభ్యున్నతికై మహిళలు ఐక్యంగా పోరాడాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీత, గౌరవ అధ్యక్షురాలు పి.కళావతమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జయమ్మ అధ్యక్షతన భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని, పోరాటాలతోనే కఠిన చట్టాలు ప్రభుత్వం తెస్తుందన్నారు. పసి పిల్లలను, మైనర్లను రేప్ చేసి కఠిన శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని, ప్రభుత్వాలు వారికి కఠిన శిక్షలు పడే మార్గం ఆలోచించాలన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ చట్టం చేసిందని, దాన్నివెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు అత్యధిక సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా మహిళకు రూ. 2500 ఇవ్వాలని,రూ. డిస్ట్రిబ్యూటర్ కు నేరుగా రూ. 500 ఇచ్చి సిలిండర్ తీసుకునే సౌకర్యం కలిగించాలన్నారు. ఆర్టీసీలో ఫ్రీ ప్రయాణంపై మహిళలు అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తిలో మహిళా పోలీస్ స్టేషన్ ఉన్నట్లు చాలామంది మహిళలకే తెలియదని, ప్రచారం కల్పించాలన్నారు. వనపర్తి మహిళా శిశు సంక్షేమ కేంద్రానికి వెళ్లే గర్భిణీలు, మహిళల పట్ల డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యంపై చర్య తీసుకోవాలన్నారు. వనపర్తికి కేంద్రం దూరంగా ఉండటంతో గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని వనపర్తి పట్టణంలో బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నారు. వనపర్తిలో మహిళల అవసరాలకు తగ్గట్టు షీ టీములను పెంచాలన్నారు. మహిళా సంఘాల సభ్యత్వంతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలన్నారు. టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇప్పించాలని, మహిళలకు వృత్తి శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళల అభివృద్ధికి, రక్షణకు మొత్తం 14 డిమాండ్లను అమలు చేయాలని తీర్మానం చేశారు. జయమ్మ, శిరీష, వెంకటమ్మ, జయశ్రీ, భూమిక, కల్పన, ప్రవల్లిక, సునీత, నాగమ్మ, శాంతి, సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి జే. రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ నూతన కన్వీనర్ గా ఇరగోటి జయమ్మను ఎన్నుకున్నారు. కొ– కన్వీనర్లుగా శిరీష, సునీత, భూమికలు ఎంపికయ్యారు.

## మల్లారం రహదారిని బాగు చేయండి: ఏలూరి నాగేశ్వరరావు



**మధిర, జులై 30 (నిఘా న్యూస్):** ఏళ్ల తరబడి రోడ్లకు మరమ్మతులు చేయక పోవడంతో ఇటీవల కురిసిన వానలకు మండల పరిధి మల్లవరం గ్రామ రహదారి మరీ అధ్వానంగా తయారైందని తక్షణమే మరమ్మతులు చేయాలని బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. మల్లారం నుంచి రామచంద్రపురం వరకు చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి అన్నారు. రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లోపడి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు పలుచోట్ల ద్విచక్రవాహనంపైనే కాదు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు.రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు చేరి బురదతో ఎక్కడ గుంతలున్నాయో ఎక్కడ రోడ్డు ఉందో తెలీని పరిస్థితుల్లో ఈ ప్రాంత వాహనదారులు, ప్రజలు ఉన్నారన్నారు. వాహనదారులు గుంతలో పడి గాయాలైన సంఘటనలూ లేకపోలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసి గ్రామస్తుల సమస్యలు తీర్చాలని ఏలూరు నాగేశ్వరావు అధికారులను కోరారు.

## ఎస్పీని సన్మానించిన నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జులై 30 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ కు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలసి ఎస్పీని పరిచయం చేస్తూ మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సన్మానించారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మిపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి విషయంలో శ్రద్ధతో విచారణను వేగవంతం చేయాలని, నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎస్.పి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశామని త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## సీతాఫల్ మండిలో మహిళ క్లినిక్



**సీతాఫల్ మండి, జూలై 30 (నిఘా న్యూస్):** మహిళల ఆరోగ్య సంరక్షణలో భాగంగా మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ ఎన్.ప్రత్యూష వెల్లడించారు. సీతాఫల్ మండి కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎన్.ప్రత్యూష ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఆరోగ్య క్లినిక్ ను 66 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. వర్షాకాలం కొనసాగుతుంది కావున వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందని వెల్లడించారు. హడావిడి జీవితంలో మహిళలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. మెదడువాపు వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య సిబ్బంది కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సునీత అంగన్వాడి కేంద్రం, శ్యామల అంగన్వాడి కేంద్రం, బీదల్ బస్తి అంగన్వాడి కేంద్రాలను సందర్శించి చిన్నారులకు మెదడువాపు వ్యాధి నివారణలో భాగంగా జె.ఈ టీకాలను మొత్తం 174 మంది చిన్నారులకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. చిన్నారులకు జే.ఈ వ్యాక్సినేషన్ ఇచ్చు కార్యక్రమం ఇంకా కొనసాగుతుందని తెలియజేశారు.

# రుణమాఫీ పోస్టరు ఆవిష్కరించిన కలెక్టర్

## ఫిర్యాదులు లేకుండా రుణమాఫీ సాఫీగా కొనసాగాలి

**సిద్దిపేట, జూలై 30 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రైతు ఋణమాఫీలో భాగంగా ముప్పై రోజుల లోపు విడతలవారిగా మంగళవారం నాటికి జీరో నుండి, లక్ష రూపాయల వరకు ఉన్న రైతు ఋణాన్ని జూలై ముప్పై నాటికి ఇరవై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఐదు మంది రైతు కుటుంబాలకు ఋణమాఫీ చేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎమ్ మను చౌదరి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఋణమాఫీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్, రెండవ విడతలో మరో లక్ష యాభై వేల రైతు ఋణమాఫీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో రెండు వందల డెబ్బది తొమ్మిది కోట్ల,ముప్పై మూడు లక్షల,ముప్పై ఒక్కవేయ్యి తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయల ఋణమాఫీ జరిగిందని, మరో విడత, జూలై 30 నుండి జిల్లాలో జీరో నుండి ఒక లక్ష యాభై వేల వరకు ఉన్న రైతు కుటుంబాలకు, రైతు రుణమాఫీ ప్రక్రియ మొదలైందని అన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన లక్ష రూపాయల వరకు ఉన్న ఋణ మాఫీ కార్యక్రమం ఎలా కొనసాగిందో అదేవిధంగా ఈ సారి కూడా రైతులకు బ్యాంకుల నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ రుణమాఫీ నిధులను బ్యాంకుల



నుండి తీసుకోవచ్చని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం నుండి నేటివరకు సాఫీగా సాగే విదంగా రైతులు, బ్యాంకర్లకు వ్యవసాయ అధికారులకు సహకరించినందుకు అభినందించారు. ఇప్పుడు కూడా అదేవిధంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేశారు. ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరించ డానికి వ్యవసాయ క్లస్టర్ స్థాయి నుండి ఏఇఓ, మండల వ్యవసాయ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ లు, జిల్లా వ్యవసాయ అధికారి అందుబాటులో ఉంటారని రైతులకు ధీమావ్యక్తం చేస్తూ, రైతులకు పైన తెలిపిన అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని చూసించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రభాకర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, వ్యవసాయ సహకార శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం మంగళవారం బర్కత్ పురలోని సెంట్రల్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, నల్లకుంట కార్పోరేటర్ వై.అమృత, అంబర్ పేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ శ్యామ్ రాజ్, డివిజన్ కన్వీనర్ కేబీ.నర్సింగ్ రావు ఇతర బిజెపి పదాధికారులు పాల్గొన్నారు.

*-నల్లకుంట, జూలై 30 (నిఘా న్యూస్):*

## ఆర్థిక సాయం అందజేసిన పైళ్ల



**వలిగొండ, జూలై 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో మరణించిన చెరుకు నర్సింహా గౌడ్ కుటుంబ సభ్యులకు తన తల్లిదండ్రులు కీ.శే.పైళ్ళ సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి,నాయకులు చెరకు శివయ్య,పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణ రెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మాజీసర్పంచ్ లు పోలేపల్లి స్వామి, మొగిలిపాక నర్సింహా, బొక్కబుచ్చి రెడ్డి, ఈతాప రాములు, రాచమల్ల శంకరయ్య,నల్లమాస బిక్షపతి, రాగిరు మల్లేశం గౌడ్, పగిడిమర్రి దాశరథ,మంచోజు పరిపూర్ణ చారి,ఇంజమూరి రమేష్, ఎండి జహంగీర్,పోలేపల్లి నర్సింహా, ఈతాప మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ




**వలిగొండ, జూలై 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి వేములకొండ గ్రామానికి చెందిన తోటకూరి మహేష్ 27 వేలుఅంబటి సాయికుమార్ 15 వేలు యాట నవీన్ 60 వేలు సీఎం సహాయ నిధి నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు చెక్ పంపిణీ చేయడం జరిగింది. సహాయనిధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ ఆర్టీఐ రక్షక్ అధ్యక్షుడిగా లింగస్వామి



**ఎల్బీనగర్, జూలై 30 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ కి చెందిన గుండగోని లింగస్వామి ను ఆర్టిఐ రక్షక్ సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా గుండగోని లింగస్వామి మాట్లాడుతూ ఆర్టిఐ రక్షక్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ డివిజన్ లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని డివిజన్ పరిధిలో ఆర్టిఐ రక్షక్ టీంతో కలిసి సమాచార హక్కు చట్టం అమలుకై కృషి చేస్తానని తెలియజేస్తూ సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన, ఆర్టిఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు అవనగంటి సతీష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## చట్టబద్ధమైన దత్తతనే ప్రోత్సహించాలి




**విశాఖపట్నం, జూలై 30 (నిఘా న్యూస్):** చట్టబద్ధమైన దత్తతను మాత్రమే ప్రోత్సహించాలని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల ఎలక్షన్ కమిషన్ చైర్మన్ కే.అప్పారావు సూచించారు. ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మంగళవారం విశాఖ కేజీహెచ్ ఎథిక్స్ గ్యాలరీలో అనధికార దత్తత చట్ట ప్రకారం చర్యలు అనే అంశంపై గైనకాలజీ పిల్లల విభాగం వైద్యులు, నర్సింగ్ సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కల్పించారు.

## హెల్త్ సూపర్వైజర్.. భోగ ప్రకాష్ నారపల్లికి బదిలీ



**ఉప్పల్, జూలై 30 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు 11 సంవత్సరాల పాటు హెల్త్ సూపర్వైజర్ గా పని చేసిన భోగ ప్రకాష్ బదిలీపై వెళ్ళి నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. జరిగిందీ. ఈ సందర్భంగా భోగ ప్రకాష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అధించిన సహాయ సహకారాలు మరువలేనిది.నా విధులు సక్రమంగా నిర్వహించటానికి తోడ్పాటు అందించిన రాజకీయనాయకులకు , విలేకరులకు, ప్రజలకు, ఉప్పల్ ప్రాదమిక అరోగ్య కేంద్రం సిబ్బందికి పేరు, పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఝాన్సీ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ లో చేరికలు



**పాలకుర్తి, జూలై 30 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి.ఈ సందర్బంగా పాలకుర్తి నియోజక వర్గం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయా మండలాల,గ్రామాలకు చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు వేయి మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సి రెడ్డి అంతకు ముందు రాజీవ్ చౌరస్తాలో రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఝాన్సి రెడ్డి మహిళలు కోలాటాలు ఆడుతూ ఝాన్సి రెడ్డికి ఘన స్వాగతం పలుకగా దళితరత్న అందె యాకయ్య భారీ గజమాలతో ఝాన్సి రెడ్డిని సన్మానించారు. కాసేపు మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్ద వంగర మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్, సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్, మహిళా అధ్యక్షురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ సన్మానం




**అచ్చంపేట, జులై 30 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం మెరిట్ సాధించిన పాఠశాల విద్యార్థి ఎండి సమీరా 9.8 బాసర ఐఐటీలో సీటు సాధించడం జరిగింది.ఈ అమ్మాయికి క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నగదు పారితోషకాన్ని అందించి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు పెద్ది మురళి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలని సూచించారు. క్లాస్మేట్ లో ఫౌండర్ వాస రాఘవేందర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్లాస్మేట్ క్లబ్ ద్వారా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు తోడుగా ఉన్నదని,ముమ్ముందు కూడా ఎంతోమంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. అదేవిధంగా వెల్టూరు పాఠశాల విద్యార్థిని జి. ప్రవల్లిక పదవ తరగతిలో 9.2 మార్కులు సాధించడం జరిగింది. ఈ అమ్మాయికి నగదు పారితోషక అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. అంతేకాకుండా ఈ అమ్మాయిలు ఉత్తమ ప్రతిభ సాధించడానికి ముఖ్య కారణం అయినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెల్టూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి శేఖర్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్ ఉపాధ్యాయ బృందం నీల శ్రీధర్, శ్రీను,అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

### ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్.సాయి బాబా యాదవ్

**హైదరాబాద్, జులై 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచడమే ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల లక్ష్యమని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ప్రసూతి వైద్య విభాగం అధికారిణి డాక్టర్ జలజ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సూర్యశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించి ప్రజల పలు ఆరోగ్య అంశాలను అనుసరించి చర్చించడం జరిగిందని తెలిపారు. కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల డాక్టర్లతో, వైద్య సిబ్బందితో, సమన్వయంతో ఉండి హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు ఇంకా పెంచడానికి కృషి చేద్దామని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవాలు తగ్గినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. కావున ఆ దిశగా డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. త్వరలో ప్రసూతి వైద్య నిపుణులతో, డాక్టర్లతో సమన్వయ సమావేశం నిర్వహించి, ప్రభుత్వాసుపత్రిలో ఇంకా ప్రసవాలు పెంచడానికి ప్రణాళికను ఏర్పరచుకుని, ప్రణాళికను అనుసరించి కార్యచరణ అమలయ్యే విధంగా అహర్నిశలు కృషి చేద్దామని కోరారు. హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని



ప్రజలు ఈ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. హైదరాబాద్ కింగ్ కోటి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

## మొక్కలతో ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన

### మొక్కలు నాటిన లయన్ సభ్యులు




**పాలకుర్తి, జూలై 30 (నిఘా న్యూస్):** గూడూరు గ్రామంలోని ప్రభుత్వ గిరిజన విద్యార్థిని హాస్టల్ సముదాయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 500 మొక్కలు నాటే ప్రణాళికతో మంగళవారం లయన్స్ క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పూర్వ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ బజ్జురీ వేణుగోపాల్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మల్లిశ్వరి నూతన క్లబ్ కార్యదర్శి చిదురాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్ లతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటలని అలాగే మొక్క సంరక్షణ బాధ్యత కూడ తీసుకోవాలని మొక్కల ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని క్లబ్ నాయకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.


## మల్లాపూర్ సమస్యల పరిష్కారానికి కృషి

### మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికిరణ్ గౌడ్



**నాచారం, జూలై 30 (నిఘా న్యూస్):** ఓల్డ్ మల్లాపూర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మల్లాపూర్ ఐదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జలమండలి డీజీఎం సతీష్ కాంగ్రెస్ నాయకుల నాయకులతో కలిసి బస్తీ పర్యటన చేశారు. ఓల్డ్ మల్లాపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించారు. నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లుతుండడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత డ్రైనేజీ పైప్ లైన్ ఉండడం వల్ల నిత్యం డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని వాటి స్థానంలో కొత్త డ్రైనేజీ పైప్ లైన్ లు వేయాలని డీజీఎం దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని జలమండలి డీజీఎం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఓబీసీ డిసిసి చైర్మన్ బొంగోని ఉమేష్ గౌడ్, మెరుపుల బాలరాజు గౌడ్ ఎస్. వి. కిట్టు జానీ ఎస్సీ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ మనోహర్ రుపెందర్ రెడ్డి రాంపాలి సాయి గౌడ్, మధు యాదవ్ స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్ బాబురావు జన్మదిన వేడుకలు



**వరంగల్, జూలై 30 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయి పేటలో మంగళవారం రోజున ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణలో ఎనిమిది జిల్లాలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేటలో మంగళవారం 250 మందికి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బాబురావు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి ఐపిడి జి ఎన్ వెంకటేశ్వరరావు, ఎఫ్ వి డి జి డాక్టర్ కౌడి చంద్రశేఖర్ ఆర్య , ఎస్ వి డి జి ఎన్ సుధాకర్ రెడ్డి , ఆర్ సి డాక్టర్ గాండ్ల సురేష్ కుమార్, జెడ్ సి మార్గం ప్రభాకర్, ప్రెసిడెంట్లు పి చంద్రమోహన్, షేర్ల అనిల్ కుమార్, డాక్టర్ కౌడి రాజేశ్వరి, నర్సింహారెడ్డి ,సునీత రెడ్డి ధర్మేందర్ చిగిరి పూర్ణ చందర్ గుండెబోయిన విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మా జేబులో ఉందని.. జర్నలిస్టులను మోసం చేసిన గత సంఘం నేతలు

- త్వరలో జర్నలిస్టులకు తీపి కబురు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు

**విరాహత్ అలీ**

శేరిలింగంపల్లి, జూలై 30 (నిఘాన్యూస్): విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం యూనియన్ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మియాపూర్ హోటల్ అశోక గ్రాండ్ లో నూతన రాష్ట్ర కమిటీకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు శేరిలింగంపల్లి యూనియన్ జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని,కోశాధికారి వెంకట్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.



అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జాతీయ కౌన్సిల్ మెంబర్ సలీం మాట్లాడుతూ జర్నలిస్టులో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని, జర్నలిజం అనేది కొంతమంది వ్యక్తులకు వ్యాపార రంగంగా చూస్తున్నారని ఆయన తెలిపారు. కానీ జర్నలిజంలో అనేక సంవత్సరాలు పనిచేస్తూ కుటుంబంలో అటు సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలుగా నేడు జర్నలిస్టులకు గుర్తింపు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నికాసిగా పనిచేసే జర్నలిస్టు నిరంతరం అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు రాజకీయం అన్ని వర్గాల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. జర్నలిజం కోసం పనిచేసిన ఎంతోమంది సీనియర్ పాత్రికేయులు అనేక భౌతిక విదారులకు గురై మరణించిన సంఘటన కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజలకు వాస్తవాలను వెల్లడించడం కోసం అనునిత్యం కుటుంబానికి దూరమై ప్రజల మధ్య ఉండే వ్యక్తి కేవలం జర్నలిస్టు మాత్రమే అని ఆయన తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇచ్చిన మాటను ఏ ఒక్కటే నెరవేర్చలేదని అందుకు జర్నలిస్టులు కూడా నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆ పోరాటంలో టీయూడబ్ల్యూజే ఎప్పుడు జర్నలిస్టు సమస్యల కోసం ముందుండి పోరాడిందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం శాంతియుత మార్గంలో ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే ఏకైక మార్గమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా,ప్రధాన కార్యదర్శి వై అశోక్ , రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, శంకర్ శిగా, బాల రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిషన్,సత్యనారాయణ,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ రావు,నాగవేందర్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్,కార్యవర్గ సభ్యులు దారుగుపల్లి సత్యనారాయణ,కొండా విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి,మాధవ రెడ్డి,ప్రణయ్ ముదిరాజ్,అశోక్ యాదవ్,వరుణ్,డి శ్రీనివాస్,సాద నరేష్, ప్రవీణ్,గోవర్ధన్ రెడ్డి, నాగేష్,శంకర్,యాసిన్, రమేష్, కబీర్ కౌశల్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి, జూలై 30 (నిఘా న్యూస్):** రామచంద్రపురం మండలం, రామాపురం పంచాయతీ శ్రీ బ్రహ్మ ఋషి ఆశ్రమంలోని సిద్ధగురు శ్రీ సిద్దేశ్వర బ్రహ్మరిషి గురుదేవ్ వారిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాదపూర్వకంగా కలసి స్వామీజీ వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. పులివర్తి నాని వెంట వచ్చిన వారు స్వామి వారి ఆశీర్వాదమును తీసుకోవడం జరిగింది.

## బదిలీపై వెళ్తున్న పశు వైద్యుడికి సన్మానం



**కంగ్టి, జూలై 30 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల కేంద్రంలో పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్య డాక్టర్ రహీమ్ బదిలీ పై నాగల్గిధ కు వెళ్లడం జరిగింది. ఈ స్థానంలో తడ్కల్లో విధులు నిర్వహిస్తున్న ముస్తప్ డాక్టర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మండలం లోని కురుమ సంఘం సభ్యులు పశువైద్య కేంద్రం నందు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశి వారికి సన్మానం చేశారు. వారు ఇప్పటి వరకు చేసిన సేవలు అందించిన తోడుపాటును కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంతోష్ నర్సింలు మొహీన్ మారుతి రాజు గొండ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### ఖాళీ స్థలాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి



**వరంగల్, జులై 30 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో 40 వ డివిజన్లోని ఖాళీ స్థలాలు కలిగి ఉన్న యజమానులు తమ తమ కాలి స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలసినదిగా 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. ఇటీవల కురిసిన వర్షం వలన డివిజన్లోని ముకుంద కాలనీలో ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండటం వలన దోమలు తమకు హాని చేకూరుతుందని ఆ కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్నచోట్ల కార్పొరేటర్ మరుపల్ల రవి ఆయిల్ బాల్స్ వేసినారు ఇంటిలో గాని పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా వెంటనే పారపోయాలని ఆ ప్రాంత ప్రజలను కోరినారు నేటి రోజులలో వివిధ అంటూ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యంతో ఆస్పత్రి పాలవుతున్నరని ఆయన అన్నారు. త్వరలోనే స్లమ్ ఏరియాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉల్లి కవిత ముత్తినేని రజిత బానోతు విజయ్ బాలాజీ జవాన్ ప్రశాంత్ మలేరియా సిబ్బంది ప్రదీప్ కిరణ్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## సమాజం పట్ల సేవాగుణం కలిగి ఉండాలి

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, జులై 30 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరికి సమాజం పట్ల సేవ గుణం కలిగి ఉండాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, రోగులకు మంగళవారం కంబాల శ్రీనివాసరావు పెద్ద కుమార్తె, ఈతకోట అరవింద రాజ స్పందన, మనవాళ్ళు మహదేవ్ వీర్, జయదేవ్ శంకర్, పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో వారం వారం ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటానని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర్ విజయ్ కళ్యాణ్, తొరం తేజ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా



తిరుపతి(నిఘా న్యూస్)జూలై 30: ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదవాడి సొంతింటి కల నెరవేరే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది.కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకాలు చేయడం చూస్తుంటే అర్థమవుతున్నది. ఐదు హామీలపై సంతకం చేయడం వలన రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛనుదారులకు లబ్ధి చేకూరుతుంది. ఇలా నెరవేర్చుకుంటూ పోతున్న తరుణములోఎన్డీఏ కూటమి రాష్ట్రంలో మరో కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు వినపడుతున్నట్లు పిలుస్తున్నది. విశ్వాస నీయ సమాచారం మేరకు హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదం బలంగా వినిపిస్తుంది. 2014 ఎన్నికల్లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని సంకల్పంతో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిఎంఏవై కింద లబ్ధిదారులకు 1,8 రూపాయలు, గ్రామీణ ప్రాంత వారికి 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి ఒక లక్ష రూపాయలు మంజూరు చేయించి దాని ద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేదల కలలను ఆవిరి చేసి పేదవారికి ఇల్లు కట్టిస్తామని అధికారంలోకి రాగానే పట్టాలు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారనే వాదన వినిపిస్తున్నది. గతంలో టిడిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం రెండు సెంట్లు, పట్టణ వాసులకు ఒకటిన్నర సెంటు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఒక్క సెంటుకు మాత్రమే పరిమితం చేసి ప్రజలను దిక్కుతోచని పరిస్థితుల్లో చేసిందని పలువురు బలంగా వినిపిస్తున్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి రాష్ట్రప్రభుత్వం సహాయం చేయనున్నట్లు దానికోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించనున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం హయంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించే విధంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో కోర్టు వివాదంలో ఉండి ఇల్లు నిర్మించుకోలేని అమరావతి, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి పీఎంఏవై పథకం వర్తించే విధంగా కేంద్ర పెద్దలతో మంతనాల జరుపుతున్నట్లు తెలుస్తున్నది. పి ఎం ఎ వై 1.0 పెండింగ్ లో ఉన్న 1,25,000 ఇళ్లను ఏడాదిలోపు పూర్తి చేసి వాటిలో కేంద్ర ప్రభుత్వం పథకాలను వినియోగించి రహదారులు ,విద్యుత్తు ,తాగునీరువంటి మూలిక సదుపాయాలను సమకూర్చే విధంగా వాతావరణ కనిపిస్తున్నది. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన విధంగా కాకుండా అన్ని కులాల మతాల సంక్షేమాలను అభివృద్ధి బాటలు నడిపించే విధంగా ఎన్డీఏ కూటమి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది. వీటన్నిటికీ చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు పలనా వినిపిస్తున్నది. ప్రభుత్వం విడుదల చేసే సంక్షేమం అభివృద్ధి పథకాల్లో ఎటువంటి ఆవకతవకులు జరక్కుండా వాటిని నేరుగా లబ్ధిదారులకు అందించి ప్రజల పక్షపాతి ప్రభుత్వంగా పేరు పొందాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నదన్నారు, ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, రాయలసీమ టిడిపి మీడియా ప్రతినిధి శ్రీధర్ వర్మ, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యశ్వంత్, జిల్లా నాయకులు సురేంద్ర నాయుడు, చేజర్ల మనోహర్ ఆచారి తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ నకిలీ గాంధీ



### ప్రపంచంలోనే ఆర్ఎస్ఎస్ కు గుర్తింపు

### రాహుల్ వి ఉత్తర ప్రగల్బాలు

**తిరుపతి, జూలై 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతిని పూడ్చడానికి.. బిజెపికి దశాబ్ద కాలం పైగా పట్టిందని.. ఇప్పటికి కూడా దేశ ప్రజలు 500 స్థానాలకు గాను 99 స్థానాలే కాంగ్రెస్ కు ఇచ్చారని.. దీనిని 99 శాతంగా రాహుల్ ఊహించు కోవడం ఉత్తర కుమారుడి చేష్టలుగా ఉన్నాయని, బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు భాజాపా నాయకులు వరప్రసాద్, మల్ల కుప్పం శేఖర్ తదితరులతో కలిసి భాను మాట్లాడుతూ సోనియా కుమారుడు అయిన రాహుల్ కు విదేశాల భావాలు మెండుగా ఉన్నాయని, ఆయనకు భారతీయుల బాధ ఎలా అర్థమవుతుందని ప్రశ్నించారు. స్కాములకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అన్నారు. బిజెపి పాలనలో ఒక్క స్కామును చూపించగలరా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. హ్యాట్రిక్ ప్రధానిగా తమ నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ కి భారతీయులు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని విమర్శించారు. మహిళల్ని గౌరవించడం బిజెపి సంప్రదాయమన్నారు. రాహుల్ ఆయన విలువైన సమయాన్ని నవ్వుల పాలు చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఇకనైనా తమ కేంద్ర బిజెపి పాలనను విమర్శించడం మానుకోవాలని రాహుల్ను ఈ సందర్భంగా కోరారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం.

**తిరుపతి, జూలై 30 (నిఘా న్యూస్):** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదవాడి సొంతింటి కల నెరవేరే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది.కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకాలు చేయడం చూస్తుంటే అర్థమవుతున్నది. ఐదు హామీలపై సంతకం చేయడం వలన రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛను దారులకు లబ్ధి చేకూరుతుంది. ఇలా నెరవేర్చుకుంటూ పోతున్న తరుణములోఎన్డీఏ కూటమి రాష్ట్రంలో మరో కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు వినపడుతున్నట్లు పిలుస్తున్నది. విశ్వాస నీయ సమాచారం మేరకు హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదం బలంగా వినిపిస్తుంది. 2014 ఎన్నికల్లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని సంకల్పంతో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిఎంఏవై కింద లబ్ధిదారులకు 1,80,000 రూపాయలు, గ్రామీణ ప్రాంత వారికి 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి ఒక లక్ష రూపాయలు మంజూరు చేయించి దాని ద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేదల కలలను ఆవిరి చేసి పేదవారికి ఇల్లు కట్టిస్తామని అధికారంలోకి రాగానే పట్టాలు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారనే వాదన వినిపిస్తున్నది. గతంలో టిడిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం రెండు సెంట్లు, పట్టణ వాసులకు ఒకటిన్నర సెంటు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఒక్క సెంటుకు మాత్రమే పరిమితం చేసి ప్రజలను దిక్కుతోచని పరిస్థితుల్లో చేసిందని పలువురు బలంగా వినిపిస్తున్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి రాష్ట్రప్రభుత్వం సహాయం చేయనున్నట్లు దానికోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించనున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం హయంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించే విధంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో కోర్టు వివాదంలో ఉండి ఇల్లు నిర్మించుకోలేని అమరావతి, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి పీఎంఏవై పథకం వర్తించే విధంగా కేంద్ర పెద్దలతో మంతనాల జరుపుతున్నట్లు తెలుస్తున్నది. పి ఎం ఎ వై 1.0 పెండింగ్ లో ఉన్న 1,25,000 ఇళ్లను ఏడాదిలోపు పూర్తి చేసి వాటిలో కేంద్ర ప్రభుత్వం పథకాలను వినియోగించి రహదారులు ,విద్యుత్తు ,తాగునీరువంటి మూలిక సదుపాయాలను సమకూర్చే విధంగా వాతావరణ కనిపిస్తున్నది. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన విధంగా కాకుండా అన్ని కులాల మతాల సంక్షేమాలను అభివృద్ధి బాటలు నడిపించే విధంగా ఎన్డీఏ కూటమి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది. వీటన్నిటికీ చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు పలనా వినిపిస్తున్నది. ప్రభుత్వం విడుదల చేసే సంక్షేమం అభివృద్ధి పథకాల్లో ఎటువంటి ఆవకతవకులు జరక్కుండా వాటిని నేరుగా లబ్ధిదారులకు అందించి ప్రజల పక్షపాతి ప్రభుత్వంగా పేరు పొందాలని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నదన్నారు, ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, రాయలసీమ టిడిపి మీడియా ప్రతినిధి శ్రీధర్ వర్మ ,తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యశ్వంత్,జిల్లా నాయకులు సురేంద్ర నాయుడు ,చేజర్ల మనోహర్ ఆచారి తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




**తిరుపతి, జూలై 30 (నిఘా న్యూస్):** సిపియస్, ఉద్యోగుల పై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసు లను రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎత్తివేస్తున్నట్లు అసెంబ్లీ లో ప్రకటించిన కారణంగా ఈ రోజు ఎస్వీ యూనివర్సిటీ వద్ద ఉన్న అంబేద్కర్, విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి ఆంధ్రప్రదేశ్ సిపియస్, ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చీర్ల కిరణ్ పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన జి పి యస్,చట్టాన్ని సిపియస్‌జి ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునఃప్రవేశపెట్టాలని,తద్వారా సి పియస్, ఉద్యోగుల కలను నెరవేర్చి 4,లక్షల మంది సి పి యస్, ఉద్యోగులకు అండగా ప్రభుత్వం నిలబడాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఏ పి సి పి యస్,ఈఏ.తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి హేమంత్,కార్యవర్గ సభ్యులు ఏ, మణికంఠ, చలపతి, సునీల్ కుమార్ యాదవ్, శ్రీహరి చౌదరి, ధరణి కుమార్, గోపి కుమార్ రెడ్డి, అంకయ్య, తేజస్విని, ఉష, భాను, భార్గవ్, బాలకృష్ణ, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ నకిలీ గాంధీ

### ప్రపంచంలోనే ఆర్ఎస్ఎస్ కు గుర్తింపు

### రాహుల్ వి ఉత్తర ప్రగల్బాలు



**తిరుపతి, జూలై 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతిని పూడ్చడానికి.. బిజెపికి దశాబ్ద కాలం పైగా పట్టిందని.. ఇప్పటికి కూడా దేశ ప్రజలు 500 స్థానాలకు గాను 99 స్థానాలే కాంగ్రెస్ కు ఇచ్చారని.. దీనిని 99 శాతంగా రాహుల్ ఊహించు కోవడం ఉత్తర కుమారుడి చేష్టలుగా ఉన్నాయని, బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు భాజాపా నాయకులు వరప్రసాద్, మల్ల కుప్పం శేఖర్ తదితరులతో కలిసి భాను మాట్లాడుతూ సోనియా కుమారుడు అయిన రాహుల్ కు విదేశాల భావాలు మెండుగా ఉన్నాయని, ఆయనకు భారతీయుల బాధ ఎలా అర్థమవుతుందని ప్రశ్నించారు. స్కాములకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అన్నారు. బిజెపి పాలనలో ఒక్క స్కామును చూపించగలరా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. హ్యాట్రిక్ ప్రధానిగా తమ నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ కి భారతీయులు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని విమర్శించారు. మహిళల్ని గౌరవించడం బిజెపి సంప్రదాయమన్నారు.రాహుల్ ఆయన విలువైన సమయాన్ని నవ్వుల పాలు చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఇకనైనా తమ కేంద్ర బిజెపి పాలనను విమర్శించడం మానుకోవాలని రాహుల్ను ఈ సందర్భంగా కోరారు.

## ఎన్జీఓ కాలనీలో రహదారుల నిర్మాణం చేపట్టండి





**మేడ్చల్, జులై 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.జీ.ఓ కాలనీ 5వ వార్డ్ లో ప్రజలకు రోడ్డు అసౌకర్యంగా ఉన్నదని కానుకంటి వంశీ విజయ్ అన్నారు. గుంతలమయంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల మయంగా రోడ్డు ఉండడం వలన వర్షం పడిన ప్రతిసారి వాహనాలు అందులో పడటం జరుగుతుందని అన్నారు. మహిళలు, చిన్న పిల్లలు,వృదులు ఆ రోడ్డు మీద నడవలేని పరిస్థితి ఉన్నది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతూరి ప్రభాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, కానుకంటి వంశీ విజయ్ పాల్గొన్నారు.

# రుణమాఫీకి రేవంత్ రెడ్డి శ్రీకారం

### రెండో విడతకు హాజరు కాని కాంగ్రెస్ నేతలు



**తూప్రాన్, జులై 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమం రెండో విడత తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో రుణమాఫీ చేస్తామన్న హామీని తూచా తప్పకుండా నెరవేర్చామని తెలంగాణ రైతాంగంలో ఉన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని గతంలో ఎన్నో ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. అయితే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గైర్హాజర య్యారు. కొంతమేరకు రైతులు పాల్గొని రేవంత్ రెడ్డి టెలికాస్ట్ ద్వారా వివరిస్తున్న దృశ్యాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సింధు, రైతు నాయకుడు సురేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి

### హిందూ బీసీ మహాసభ

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు





**మేడ్చల్, జులై 30(నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం,బండమాదారం గ్రామాల్లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబ్బకోటి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండమాదారం,శ్రీరంగవరం గ్రామాలకు చెందిన సర్వే నంబర్లు 248,249లలో 400నుండి 500 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు.ఈ భూమిని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హాయంలో గ్రామంలోని దళితులు,బీసీలకు కేటాయించినట్లుగా తెలిపారు.కాగా ఆ ప్రభుత్వ భూమిలో 50 నుండి 100 ఎకరాల వరకు అమ్మకాలు జరిగాయని ఆరోపించారు.అదేవిధంగా కొనుగోలుదారులు అట్టి భూమిలో కమర్షియల్ నిర్మాణాలు చేపడుతూ,రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.అట్టి ప్రభుత్వ భూములను తాము జీవో 59ప్రకారము రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నామని సదరు వ్యాపారులు తెలుపుతున్నారని అన్నారు.ఈ భూములను కాపాడాలని మేడ్చల్ తహసిల్దార్,ఆర్ఐలను కోరినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.

# నీటి గుంటలోపడి విద్యార్థి మృతి

### పాఠశాలకు వచ్చిన బాలుడు శవమై తేలిన వైనం

### పాఠశాల ముందు గ్రామస్తుల ధర్నా



**దమ్మపేట, జూలై 30 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం ఆర్లపెంట గ్రామంలో మంగళవారం దారుణం చోటు చేసుకుంది. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి తోలెం వరుణ్ (7)గ్రామానికి ఆనుకొని వున్న కాలువలో పడి మృతి చెందాడు. అయితే ఉదయం పాఠశాలకు వచ్చిన వరుణ్‌ను ఉపాధ్యాయులు పట్టించుకోక పోవడంతోనే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తల్లితండ్రులు పాఠశాలకు తాళం వేసి దమ్మపేట పాల్వంచ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను సముదాయించి రహదారిపై రాస్తారోకోను విరమింపజేశారు. పాఠశాలకు వెళ్ళిన విద్యార్థి బయటకు వెళ్లి మృతి చెందటానికి కారణమైన ప్రధానోపాధ్యాయులు సంధ్యపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని,బాధిత కుటుంబ సభ్యులకి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ శాఖ పరమైన దర్యాప్తు చేపడతామని అలానే పోలీస్ శాఖ ఇప్పటికే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్టు దర్యాప్తులో దోషులుగా తేలిన వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని దమ్మపేట మండల విద్యాశాఖ అధికారిణి కీసరి లక్ష్మి తెలియజేశారు.

## బీజేపీని వ్యతిరేకిస్తే...

# కాంగ్రెస్‌కు సిపిఎం మద్దతు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**వలిగొండ, జూలై 30(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఈ మధ్యకాలంలో పార్లమెంటులో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని దీనిపై ప్రజలు బిజెపిని వ్యతి రేకించాలని, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కర్ణాటక తమిళనాడు కేరళకు అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మం గళవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రా నికి పూర్తిగా అన్యాయం చేశారని, తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపి సంబంధించిన ఎంపీలు కనీసం నోరు మెదపకుండా ఉన్నారని, రాష్ట్ర ప్రజల కు బిజెపి ఎంపీలు బడ్జెట్ విషయంలో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిందని బిజెపిని నిలదీయాలని, ఒత్తిడి పెంచాలని వారు అన్నారు. బిజెపిపై చేసే పోరాటం లో కాంగ్రెస్ ముందుండి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాల్లో సహకరిస్తామని వారు అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గత బిఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని ప్రజా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో సిపిఎం కార్యకర్తలు కదిలి ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు మాట్లాడితే ఉపయోగం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు ఇప్పుడు కాంగ్రెస్ కూడా మాటలకే పరిమితమై ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని నూతన రేషన్ కార్డులపై వెంటనే జీవో విడుదల చేయాలని వారు అన్నారు. పేద ప్రజలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమాలను అరిస్తూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని గత బిఆర్ఎస్ విధానాలను కాంగ్రెస్ అనుసరిస్తే పోరాటాలు తప్ప మరొకటి లేదని వారు పిలుపు నిచ్చారు. వీరితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బండారు నరసింహ, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, మద్దెపురం రాజు, గుండు వెంకటనర్సు, గడ్డం వెంకటేష్, అవ్వరు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, గాడి శ్రీనివాస్, బుర్రు అనిల్, వేముల భిక్షం, మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, చీరిక శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కవుడే సురేష్, గర్దాసు నరసింహ, కందాడి సత్తిరెడ్డి, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయానికి అడ్డంగా తాడు

### ఎమ్మార్వో సొంత నిర్ణయాలతో అర్జీదారులకు ఇక్కట్లు
### నో పార్కింగ్ అంటూ గేటుకు అడ్డుగా తాడు కట్టిన వైనం
### అవాక్కవుతున్న మండల ప్రజలు



**రామడుగు, జూలై 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వ కార్యాలయాలు అంటేనే అన్ని సౌలతులు ఉండి కార్యాలయానికి వచ్చే అర్జీదారులకైనా, బాధితులకైనా అధికారులు కూర్చోబెట్టి మరీ సేవలు అందించాలని ప్రభుత్వం పట్టుబట్టి చెబుతున్నా రామడుగు మండలంలో మాత్రం అందుకు భిన్నంగా తహశీల్దార్ వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు కార్యాలయం లోపల వాహనాల పార్కింగ్ సపరేటుగా కేటాయించాలి. కానీ ఇక్కడ మాత్రం తహశీల్దార్ భాస్కర్ సొంత నిర్ణయాలతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు లోపల పార్కింగ్ లేదని గేటుకు అడ్డగా తాడును కట్టడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసలు కార్యాలయం బందు చేశారా..? లేక పార్కింగ్ లోపల అనుమతి లేదా..? అని సందేహంతో కొందరు కార్యాలయం మూసివేశారని వెనుతిరుగుతున్నారు. గతంలో ఏ తహశీల్దార్ కూడా ఈ రకమైన రూల్స్ పెట్టలేదని అసలు కార్యాలయం అంటే ప్రజలదని సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఆయన సొంత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై అధికారులు స్పందించాలని కోరారు.

## క్రికెట్ స్టేడియంలో...

# రాజీవ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

- 23 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు
- ఆగస్టు 20న ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరణ



**ఉప్పల్, జూలై 30(నిఘా న్యూస్):** ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. స్టేడియంలో 23 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం మాజీ ఎంపి వి.హనుమంత్ రావు రాష్ట్ర క్రీడా ప్రాధీకార సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆగస్టు 20న ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్ లక్ష్మణ్ యాదవ్ శంబుల్లా శ్రీకాంత్ గౌడ్ బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,యూసుఫ్ సుర్వి మురళి గౌడ్ రఘుపతి రెడ్డి ,అది అవినాష్ ,లింగంపల్లి రామకృష్ణ ,రఫీక్ గణేష్ నాయక్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ,ఆకారపు అరుణ్ పటేల్ లూకాస్, జలీల్ పాషా, బొట్టు రాజేష్, భాస్కర్ గంగపుత్ర గారేక సుధాకర్ సందీప్ సతీష్ గౌడ్, భాస్కర్, ధర్మేందర్ నాయక్, కోటి బాబు, అలీమ్ అమర్ సత్యం రమేష్ నాయక్ పల్లె రమేష్ గౌడ్ రాజు అన్న, రాజు నాయక్ రాఘవేంద్ర వసు అలుగుపల్లి వెంకట్ రెడ్డి నాగేశ్వర్ రావు సుధాకర్, బ్రహ్మ చారి సురేందర్ రెడ్డి పూర్ణచందర్ రెడ్డి కేశవ్ రెడ్డి మధు బాబు శోభనబాబు శ్రీహరి చారి బిక్షపతి చారి భాను పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లపై...

# జిహెచ్ఎంసి ఇంటింటి సర్వే

### ఉప్పల్‌లో ప్రారంభమైన సర్వే పనులు : డిసి ఆంజనేయులు



**ఉప్పల్, జూలై 30 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ నేటి నుంచి ఇంటింటి సర్వే చేయబోతుంది. ఇటీవల జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా సర్వేను బల్దియా రెవెన్యూ విభాగం ప్రారంభించింది. మంగళవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి సత్య నగర్‌లో ఇంటింటి సర్వే ప్రారంభించారు. మొదట ఉప్పల్, హయత్ నగర్, హైదర్ నగర్, కూకట్ పల్లి, కెపిహెచ్బి కాలనీ, మియాపూర్, చందానగర్ ప్రాంతాల్లో ఈ సర్వే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా ఈరోజు ఉప్పల్ లో సర్వే ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ సర్వే కోసం వచ్చే సిబ్బందికి యజమానులు, భవన నిర్మాణ అనుమతి వివరాలు, చివరి సారి చెల్లించిన ఆస్తిపన్ను రశీదు, నల్లా బిల్లు, విద్యుత్ బిల్లు, యజమాని ఐడీ వివరాలు, వాణిజ్య భవనాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ నెంబర్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు, వనరుల నిర్వహణ కోసం ఈ సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ నిర్వహణ, అభివృద్ధి పనుల కోసం తప్ప ఈ సర్వేను ఇతరత్ర అవసరాల కోసం వినియోగించ బోమని స్పష్టం చేశారు. సర్వే వివరాలు అత్యంత గోప్యంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల అన్ని ఆస్తులు, యుటిలిటీల వివరాలు ఖచ్చితంగా మ్యాపింగ్ చేయడం వల్ల భౌగోళికంగా గుర్తించడం సులభమవుతుందని, సమాచారం పారదర్శకంగా ఉంటుందన్నారు. ఆస్తి పన్నుకు సంబంధించి ప్రజల సమస్యల పరిష్కారంలోనూ ఇది ఉపకరిస్తుందని, ఆన్ లైన్ చెల్లింపులు మరింత సులభం అవుతాయని డిప్యూటీ కమిషన్ ఆంజనేయులు పేర్కొన్నారు. మొదటి దశలోని ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించిందని, రెండో దశలో డ్రోన్ సర్వేను పూర్తి చేసింది. మూడో దశలో డ్రోన్ లో స్కానింగ్ చేసిన పటాలను ప్రత్యేక సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచుల బిల్లుల విడుదల అనంతరమే...

# ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించాలి

### మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య



**మోత్కూరు, జూలై 30(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ లు గ్రామాల్లో అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం ఎటువంటి స్పష్టమైన వైఖరి ఇవ్వకపోవడం, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినందుకు తాజా మాజీ సర్పంచులు అయోమయానికి గురవుతున్నారని మాజీ సర్పంచుల ఫోరం మోత్కూరు మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కనీసం మంత్రులు,ఎమ్మెల్యేలు గత ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులపై మాట్లాడక పోవడం ఏంటని, అప్పులు చేసిన సర్పంచులు ఆందోళన గురవుతున్నరన్నారు. సర్పంచులందరూ అభిప్రాయం మేరకు ప్రభుత్వంపై సచివాలయం దగ్గర ఆగస్టు 2 న ఉదయం 9 గం.లకు నల్ల బట్టలతో గాంధీ మార్గంలో నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు అన్ని గ్రామాల సర్పంచులు ఏకమై మన ఐక్యత చాటి మన హక్కులు సాధించుకోవడం కోసం కృషి చేయాలన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ...

# హాల్ మార్క్,ఐఎస్ఐ,బిస్మార్క్ లపై అవగాహన



**మోత్కూరు, జూలై 30(నిఘా న్యూస్):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ బిఐఎస్ వారి స్టాండర్డ్ క్లబ్ తరఫున విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్స్ మంగళవారం ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ అంబు రాథోడ్, బిఐఎస్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, టిసిఎఫ్ సెక్రటరీ కేతిరెడ్డి శకుంతలా రెడ్డి, ఆర్గనైజింగ్ గణితం టీచర్ జి.రవీందర్ రెడ్డి,ఏ. వెంకటాచారి పాల్గొన్నారు. 9,10 తరగతిల విద్యార్థులు 50 మంది పాల్గొనగా,అవేర్ నెస్ కార్యక్రమంలో అంబు రాథోడ్ హాల్ మార్క్,బిస్మార్క్,ఐఎస్ఐ మార్కు నాణ్యతను పరీక్షించుటకు చేయు పరీక్షలు గురించి పిల్లలకు అవగాహన తరగతిని నిర్వహించారు. బిఐఎస్ కేర్ యాప్ ని ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని పరీక్షించవలసిన వస్తువు, యుఎన్ఎల్ నెంబర్ తో ఒరిజినలా, డూప్లికేట ఎలా తెలుసుకోవాలో తెలియ జేసి, పరీక్షను నిర్వహించారు.పరీక్ష అనంతరం విజేతలకు మొదటి బహుమతిగా రూ.1000, రెండవది రూ.500, మూడవది రూ.300 లు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు అందించి, బ్రోచర్స్ తో పాటు సర్టిఫికెట్స్ అందించారు.

# మార్టిన్ మూవీ గ్రాఫిక్ డిజైనర్..

# సాగి సత్యారెడ్డి అరెస్ట్



**బెంగళూరు, జూలై 30 (నిఘా న్యూస్):** బసవేశ్వర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానికుడైన న సాగి సత్యారెడ్డి అలియాస్ గ్రాఫిక్స్ రెడ్డి అనే 29ఏళ్ళ యువకుడు సినిమాలకి, వెబ్ సిరిస్‌కి గ్రాఫిక్స్, విఎఫ్ఎక్స్ వర్క్ స్టూడియో రన్ చేస్తున్నాడు. 19ఏళ్ళ చిన్న వయస్సులోనే సాంకేతిక విద్యలు అభ్యసించిన సాగి సత్యారెడ్డి గ్రాఫిక్స్ డిజైన్ చేయటంలో బెంగళూరు సిటీలో మంచి పేరు తెచ్చుకొన్నాడు. తాజాగా నిర్మాత ఉదయ్ మెహత నిర్మించిన పాన్ ఇండియా మూవీ "మార్టిన్" సినిమాకు గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ చేస్తానని రెండు కోట్ల రూపాయలు తీసుకొని సమయానికి వర్క్ పూర్తి చేయక పోవడంతో ఆగ్రహించిన సదరు నిర్మాత ఉదయ్ మెహత గ్రాఫిక్ డిజైనర్ సాగి సత్యారెడ్డి అలియాస్ గ్రాఫిక్స్ రెడ్డిపై బసవేశ్వర నగర్ పోలీస్ స్టేషన్ లో తనని సకాలంలో గ్రాఫిక్ వర్క్, విజువల్ వర్క్ చేస్తానని నమ్మించి మోసం చేసాడని, దీంతో తనకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని చేసిన ఫిర్యాదు మేరకు అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో గ్రాఫిక్స్ రెడ్డి బెంగళూరు నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నం పారిపోయి తప్పించుకొని తిరుగుతున్నాడు. విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు ఇటీవల గ్రాఫిక్ డిజైనర్ సాగి సత్యారెడ్డిని అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచగా జడ్జి రిమాండ్ కి తరలించాలని ఆదేశించడంతో జైలుకు పంపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com